భారీ మెజారిటీతో గెలిపించండి

● సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్



ర్యాలీలో మాట్లాడుతున్న దానం నాగేందర్, చిత్రంలో రాజ్యసభ సభ్యుడు అనిల్‌యాదవ్, డాక్టర్ రోహిణ్‌రెడ్డి, మామిడి నర్సింగరావు



కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీలో దానం నాగేందర్

బంజారాహిల్స్, మే 11(ఆంధ్రజ్యోతి): ఎన్నికల ప్రచారంలో భాగంగా సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ సికింద్రాబాద్ గణేష్ టెంపుల్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించి తాను కూడా బైక్ నడుపుతూ కార్యకర్తలను ఉత్సాహపరిచారు. వివిధ నియోజకవర్గాల్లో ర్యాలీ నిర్వహించిన అనంతరం ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఫిలింనగర్, హిమాయత్‌నగర్, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో యూసుఫ్‌గూడలో ముగిసింది. ఈసందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తోందని ధీమా వ్యక్తం చేశారు. తాను ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఆదరిస్తున్నారని, తనకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సికింద్రాబాద్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడంలో తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యురాలు అనిల్‌యాదవ్, డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ సింగిరెడ్డి రోహిణ్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మామిడి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు. దానం నాగేందర్‌కు మద్దతుగా జూబ్లీహిల్స్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్‌కు ఓటు వేయాలని నినాదాలు చేశారు.

ఎర్రగడ్డ: దానం నాగేందర్ శనివారం శనివారం సికింద్రాబాద్ గణేష్ మందిరం నుంచి జూబ్లీహిల్స్ వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో ఎర్రగడ్డ నుంచి భారీ ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు తరలివెళ్లారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం మైనార్టీ విభాగం చైర్మన్ మొహమ్మద్ మోహన్ ఖురేషి, కాంగ్రెస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి, ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షులు దూడల రవి గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఎంఐఎం మద్దతు

యూసుఫ్‌గూడ: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు తెలుపుతున్నామని ఎంఐఎం జూబ్లీహిల్స్ ఇన్‌చార్జి అన్వర్ సాదత్ తెలిపారు. శనివారం రెహ్మత్‌నగర్‌లోని కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ అధికారంలో బుల్డోజర్లతో కూల్చివేతలు ఉంటాయని, బీజేపీని అధికారంలోకి రాకుండా చేయడమే తమ లక్ష్యమని, అందుకే కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నామని ఆయన చెప్పారు. కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ గెలుపు ఖాయమని సీఎన్ రెడ్డి అన్నారు. అనంతరం రెహ్మత్‌నగర్ నుంచి శ్రీరామ్‌నగర్ వరకు బైక్‌ర్యాలీ నిర్వహించారు. సమావేశంలో ఎంఐఎం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌తోనే సికింద్రాబాద్ అభివృద్ధి



జామై ఉస్మానియాగార్డెన్‌లో జరిగిన యువజన ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న పద్మారావుగౌడ్

బౌద్ధనగర్, మే 11 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్‌తో సికింద్రాబాద్ అభివృద్ధి చెందుతుందని సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్ అన్నారు. బౌద్ధనగర్ డివిజన్ జామై ఉస్మానియా గార్డెన్‌లో నిర్వహించిన సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ యువజన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇరవై సంవత్సరాలుగా సికింద్రాబాద్ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని, సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను నమ్మొద్దని, గతంలో వాళ్ల చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. తనను పార్లమెంట్ సభ్యుడిగా గెలిపిస్తే ప్రజలకు మరింత సేవ చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో యువనేతలు కిరణ్‌కుమార్‌గౌడ్, రామేశ్వర్‌గౌడ్, శిల్ప. సికింద్రాబాద్ ఇన్‌చార్జి రవి, కార్పొరేటర్లు కంది‌శైలజ, సామలహేమ, రాసూరి సునీత, లింగాని ప్రసన్నలక్ష్మి, మాజీ కార్పొరేటర్ నారాయణ, రాజు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ

మారేడుపల్లి: వెస్ట్ మారేడుపల్లిలోని షెనాయ్ గ్రౌండ్ వద్ద నుంచి సనత్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా శనివారం ఉదయం ఎన్నిక ప్రచారంలో భాగంగా చేపట్టిన బైక్ ర్యాలీని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌తో కలిసి ప్రారంభించారు. బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్ బైక్ నడుతుండగా వెనుక సీట్‌లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కూర్చోవడం ప్రత్యేక ఆకర్షణగా కనబడింది.

సనత్‌నగర్: అభివృద్ధి పనులు చేపట్టకుండా కాంగ్రెస్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం సనత్‌నగర్‌లోని కేఎల్ఎన్‌పార్కులో పర్యటించి వాకర్లు, యోగా శిక్షకులను కలిసి సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పద్మారావు గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్పొరేటర్ కొలన్ లక్ష్మి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా ప్రచారం..

● కార్పొరేటర్‌పై కేసు

యూసుఫ్‌గూడ, మే 11 (ఆంధ్రజ్యోతి): అనుమతి తీసుకోకుండా ఎన్నికల ప్రచారం చేస్తున్నారని కార్పొరేటర్‌పై, కొందరు కాంగ్రెస్ కార్యకర్తలపై మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఈనెల 10వ తేదీ సాయంత్రం జవహర్‌నగర్‌లో పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్నారు. ఆ సమయంలో వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్యరావు బీఆర్ఎస్ కార్యకర్తలతో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. దీంతో పోలీసులు దేదీప్యరావుతో పాటు ప్రచారంలో ఉన్న వారిపై కేసు నమోదు చేశారు. అదేలా మరో వైపు కాంగ్రెస్ కండువా కప్పకుని కొందరు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. దీంతో ఆ పార్టీకి చెందిన అజ్జు, ఖలీద్, మనోజ్, ఆదిల్, నజీరుద్దీన్‌పై కేసు నమోదు చేశారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

రాష్ట్రాభివృద్ధికి కిషన్‌రెడ్డి కృషి

బంజారాహిల్స్, మే 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చారని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం ఆయన గాయత్రిహిల్స్ జూబ్లీహిల్స్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి మోదీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, కిషన్‌రెడ్డి చేపట్టిన పనులను వివరించారు. బీజేపీకి ఓటు వేసి సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి కిషన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయన మాట్లాడుతూ... కిషన్‌రెడ్డిపై ప్రతిపక్షాలు అనవసరంగా బురదజల్లే మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. నగర ప్రజలకు కావాల్సిన పనులకు కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చేందుకు కేంద్రమంత్రి నిరంతరం కృషి చేశారని తెలిపారు.

ఇంటింటికీ బొట్టు పెట్టి బీజేపీ ప్రచారం

యూసుఫ్‌గూడ, మే 11 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డికి మద్దతుగా శనివారం బీజేపీ నాయకులు బరిగెల జ్ఞానేశ్వర్, పులిరామ్, బడుగు సతీష్ మహిళలతో కలిసి స్రవంతినగర్, భగవతి నగర్, వెంకటగిరి క్రాస్ రోడ్లు ప్రాంతాల్లో ప్రచారం చేపట్టారు. కిషన్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటికీ తిరిగి బొట్టు పెట్టి ఓటర్లను కోరారు.

అలరించిన కూచిపూడి నృత్యం



నృత్యరూపకంలో కళాకారులు

మాదాపూర్, మే 11 (ఆంధ్రజ్యోతి): వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో కూచిపూడి నృత్యం, భరతనాట్యం ప్రదర్శనలు అలరించాయి. మేధా గిరి కూచిపూడి నృత్య ప్రదర్శనలో వందే ఉమా సుతం, జయదేవ అష్టపది సంచారధారాధ, మండూక శబ్దం అంశాలను ప్రదర్శించారు. మాయ డాన్స్ అకాడమీ భావన గౌరీ బృందం భరత నాట్య ప్రదర్శనలో నటేశ కౌతం, ఓం గ్రీమ్, ఝాన్సీ రాణి, విషమ కార కణ్ణన్, తిల్లాన అంశాలను రుహాణి, ఐర, భావన, సౌరభ్, అనన్య, విపిన్, అలంకృత, డోయల్ ప్రదర్శించారు. ప్రముఖ నాట్య కళాకారిణి పూజిత కృష్ణ ముఖ్య అతిథులుగా విచ్చేసి కళాకారులను అభినందిచారు.

సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన ఉండాలి

ఎర్రగడ్డ, మే 11(ఆంధ్రజ్యోతి): నేషనల్ టెక్నాలజీ డే అనేది భారత దేశ చరిత్రలో చాలా ముఖ్యమైన రోజు అని సాంకేతిక పరిజ్ఞానంపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని ప్లానిటరీ సొసైటీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ రఘునందన్ అన్నారు. శనివారం నేషనల్ టెక్నాలజీ డే సందర్భంగా ఎర్రగడ్డలోని సంస్కార్ ది లైవ్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన సాంకేతిక పరిజ్ఞానం గురించి వివరించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ ఏ మధుమతి, వైస్ ప్రిన్సిపల్ అరవింద, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నమయ్యపురంలో నృత్య రూపకం

మాదాపూర్, మే 11(ఆంధ్రజ్యోతి): పద్మ శ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ శోభా రాజు సారథ్యంలో శనివారం అన్నమయ్య స్వరార్చన కార్యక్రమాన్ని కూచిపూడి నృత్యాంతో 'నటరాజ నృత్య నికేతన్ శిష్య బృందం 'శాన్వి ఇషిత ముగాడ, అవ్యక్త్ శ్యామ్ ముగాడ, డిండి సాయి వైష్వి, యాన్వి వుప్పాల, కృతిక వర్మ విశ్వనాథపల్లి, ధృతి దాసరి, రియాన్షి జపల, తన్విక కోట, భవిష్య గుంటుక, అక్షయ అబ్బరాజు, లలిత, హరిత' సంయుక్తంగా అన్నమయ్య సమేత స్వర సిద్ధి వేంకటేశ్వర స్వామి 'వినాయక కౌతం, అదివో అల్లదివో, ముద్దుగారే యశోద, మూషికవాహన, వినాయక శబ్దం, అలరులు కురియగా, జగదపు చనువుల జాజర, చక్కని తల్లికి ఛాంగుభళా, ఒకపరి కొకపరి, కొండలలో నెలకొన్న, భావములోన బాహ్యమునందును, విన్నపాలు వినవలె వింత వింతలు' సంకీర్తనలకు నృత్య ప్రదర్శనతో తమ తమ ప్రతిభతో అందరినీ అలరించారు. సంస్థ మేనేజింగ్ ట్రస్టీ డా.నందకుమార్ కళాకారులను సత్కరించారు. చివరిగా అన్నమయ్య సమేత వేంకటేశ్వర స్వామివారికి అంగన లీరే మంగళ హారతి ఇచ్చారు.

ఇక్ఫాయ్ డైరెక్టర్‌కు సీకే ప్రహ్లాద చైర్ అవార్డు



అవార్డును అందుకుంటున్న ఇక్ఫాయ్ డైరెక్టర్ సుధాకర్‌రావు

హైదరాబాద్ సిటీ, మే 11(ఆంధ్రజ్యోతి): విద్యా, వ్యాపార రంగంలో విశిష్ట సేవలందించిన వ్యక్తులకు ఇచ్చే సీకే ప్రహ్లాద చైర్ అవార్డును ఇక్ఫాయ్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్‌రావు అందుకున్నారు. పూణెలోని ఎంఐటీ-ఏడీటీ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ సునీతా కరాడ్ చేతుల మీదుగా అందుకున్నారు. అంతర్జాతీయస్థాయి వ్యూహకర్త సీకే ప్రహ్లాద పేరుతో ఇచ్చే అవార్డుకు తనను ఎంపిక చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. సుధాకర్‌రావుకు ఇక్ఫాయ్ అధ్యాపకులు, ఉద్యోగులు శనివారం అభినందనలు తెలిపారు.

మార్కెట్లోకి మారుతి సుజుకి నూతన స్విఫ్ట్ కార్

● జడ్ సిరీస్ ఇంజన్‌తో అందుబాటులోకి..



నూతన స్విఫ్ట్ కారును కస్టమర్‌కు అందజేస్తున్న సింగర్ స్మిత, సంస్థ ప్రతినిధులు

హైదరాబాద్ సిటీ, మే 11 (ఆంధ్రజ్యోతి): మారుతి సుజుకి నూతన స్విఫ్ట్ కారు 'ది ఎపిక్ న్యూ స్విఫ్ట్'ను మార్కెట్‌లోకి తెచ్చింది. బేగంపేట వరుణ్ షోరూంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సింగర్ స్మిత పాల్గొని నూతన స్విఫ్ట్ కారును కస్టమర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వరుణ్ మోటర్స్ చైర్మన్ వి.ప్రభుకిషోర్, ఎండీ వి.వరుణ్ దేవ్, జనరల్ మేనేజర్ కృష్ణకుమార్, బేగంపేట బ్రాంచ్ మేనేజర్ సుమంత్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మారుతి సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ.. పాత స్విఫ్ట్‌తో పోల్చితే 14 శాతం మెరుగు పరిచామని, ప్రస్తుతం నూతన కారులో జడ్ సిరీస్ ఇంజన్‌తో 4 జనరేషన్ హాచ్‌బ్యాక్ స్విఫ్ట్ కారుతో ఇంధనం పొదుపు అవుతుందన్నారు. నూతన స్విఫ్ట్‌లో 6 ఎయిర్ బ్యాగులు, ఈఎస్‌పీ, ఏబీఎస్, ఈబీడీ, హిల్‌హోల్డ్ అసిస్ట్ వంటి ఫీచర్లు ఉన్నాయని తెలిపారు.

నేడు పోలింగ్ బూత్‌లకు సిబ్బంది

● డీఆర్‌సీ సెంటర్‌లో ఏర్పాట్లు




ఖైరతాబాద్ నియోజకవర్గ డీఆర్‌సీ సెంటర్‌లో బూత్‌ల వారీగా ఎన్నికల సామగ్రి పంపిణీకి ఏర్పాటు చేసిన టేబుళ్లు

ఖైరతాబాద్, మే 11 (ఆంధ్రజ్యోతి): ప్రచారం ముగియడంతో పోలింగ్ ఏర్పాట్లపై అధికారులు దృష్టి సారించారు. ఆదివారం మధ్యాహ్నం వరకు ఈవీఎంలు, ఎన్నికల సామగ్రితో సిబ్బంది పోలింగ్ స్టేషన్లకు చేరుకునేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలోని 245 పోలింగ్ స్టేషన్ల ప్రెసైడింగ్ అధికారులు, సిబ్బంది యూసుఫ్‌గుడలోని కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి స్టేడియానికి ఉదయం 9 గంటలకే రావాలనే ఆదేశాలు ఇచ్చారు. ఉదయం వారు రాగానే ఎవరు ఏఏ పోలింగ్ బూత్‌లకు అలాట్ అయ్యారనే విషయమై సూచనలిస్తారు. అప్పటికే అక్కడ పోలింగ్ బూత్‌ల వారీగా ఏర్పాటైన టేబుళ్లపై ఈవీఎం యంత్రాలు, వీవీ ప్యాట్‌లు, పోలింగ్ సామగ్రిని ఉంచి సెక్టార్ అధికారుల ద్వారా వాటిని పంపిణీ చేస్తారని ఖైరతాబాద్ ఈఆర్‌ఓ ప్రశాంతి తెలిపారు.

అమల్లోకి 144 సెక్షన్

ప్రచార పర్వం ముగియడంతో రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అన్ని ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులోకి వచ్చింది. ఇప్పటికే వైన్స్, బార్లు మూసివేయగా నలుగురి కంటే ఎక్కువగా గుమిగూడితే పోలీసులు చెదరగొడుతున్నారు. పోలింగ్ కేంద్రాలను పోలీసుల స్వాధీనంలోకి తెచ్చుకోగా ఆదివారం మధ్యాహ్నం ఎన్నికల సిబ్బంది కేంద్రాలకు చేరుకోనున్నారు. అదనపు బలగాలతో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు.



హుస్సేన్‌సాగర్‌లోని బుద్ధుడి విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న ఏబీవీపీ విద్యార్థులు

ఓటు వేస్తామని ఏబీవీపీ ప్రతిజ్ఞ

ఖైరతాబాద్, మే 11 (ఆంధ్రజ్యోతి): దేశ పౌరులుగా ఓటు హక్కును వినియోగించుకుంటామని, కుటుంబ సభ్యులు, స్నేహితులు వేసేలా చేస్తామని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి కమల్ సురేష్ అన్నారు. శనివారం ఆయన ఏబీవీపీ విద్యార్థులతో కలిసి హుస్సేన్‌సాగర్ బుద్ధుడి విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేశారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని కోరారు. నేషన్ ఫస్ట్- ఓటింగ్ మస్ట్- స్వావలంబన, సురక్షితమైన దేశం కోసం ఓటు వేద్దాం అంటూ నినాదాలు చేశారు.

ఫోన్ కొట్టేసి నాలుగు లక్షల షాపింగ్

బంజారాహిల్స్, మే 11(ఆంధ్రజ్యోతి): ఫోన్ కొట్టేసిన దొంగలు ఆన్‌లైన్‌లో క్రెడిట్ కార్డు ద్వారా రూ. 4.22 లక్షల షాపింగ్ శారు. బ్యాంకు ఖాతాలో నుంచి కూడా రూ. 82 వేలు డ్రా చేశారు. బొల్లా సాంబిరెడ్డి ప్రైవేట్ ఉద్యోగి. ఈ నెల 8న మూసాపేట నుంచి మెట్రో అమీర్‌పేట వరకు వచ్చి అక్కడి నుంచి జూబ్లీహిల్స్‌కు వచ్చారు. కొద్ది సేపటికి అతడి జేబులో ఉన్న సెల్‌ఫోన్ చూసుకోగా కనిపించలేదు. పలు చోట్ల వెతికినా కనిపించకపోవడంతో వెంటనే సిమ్ బ్లాక్ చేసి నూతన సిమ్ తీసుకున్నాడు. ఇటీవలె మెయిల్‌ను చూసుకోగా తన ఐసీఐసీఐ బ్యాంకు నుంచి రూ. 82 వేలు డ్రా చేయడంతో పాటు క్రెడిట్‌కార్డుల ద్వారా ఫ్లిప్ కార్ట్‌లో రూ. 4.22 లక్షలు షాపింగ్ చేసినట్టు తేలింది. వెంటనే అప్రమత్తమై రెండు బ్యాంకులకు ఫోన్ చేయగా రూ. 81వేలతో పాటు, రూ. 1,51,427వెనక్కి వచ్చాయి. మిగతా రూ. 2,94,773 తిరిగి రాలేదు. దీంతో బాధితుడు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రవికుమార్‌ను హత్య చేసిన నిందితుడి అరెస్ట్

యూసుఫ్‌గూడ, మే 11 (ఆంధ్రజ్యోతి): ఇంజనీర్స్ కాలనీలో నివాసం ఉంటున్న సాఫ్ట్‌వేర్ ఫ్యాకల్టీ రవికుమార్‌ను హత్య చేసిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. నిందుతుడు చింతకుంట చంద్రమౌళి అలియాస్ చంద్రారెడ్డిని శుక్రవారం పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. చంద్రారెడ్డి సినిమా రంగంలో ప్రొడక్షన్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూ.. యూసుఫ్‌గూడ వెంకటగిరిలో నివాసం ఉంటున్నాడు. నాలుగు సంవత్సరాల క్రితం చంద్రారెడ్డి, రవికుమార్ పక్కపక్క ఇళ్లల్లో ఉండేవారు. ఆ సమయంలో రవికుమార్ వద్ద చంద్రారెడ్డి అవసరమై రూ. 5 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. రవికుమార్ అధిక వడ్డీ వసులు చేసినా నగదును చెల్లించాడు. కానీ రవికుమార్ ఇంకా రూ.3లక్షలు ఇవ్వాలని వేధిస్తుండడంతో విసుగు చెందిన చంద్రారెడ్డి పథకం ప్రకారం రెక్కీ నిర్వహించి హత్యకు పాల్పడ్డాడు.

ఎమ్మెల్యే రోడ్‌షోపై చెప్పు విసిరిన వ్యక్తిపై కేసు

యూసుఫ్‌గూడ, మే 11 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ రోడ్‌షోపై చెప్పు విసిరిన వ్యక్తిపై బోరబండ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే... ఈనెల 9వ తేదీ రాత్రి బీఆర్ఎస్ పార్టీ తరుపున ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ బోరబండ డివిజన్‌లో రోడ్ షో చేపట్టారు. ఈ నేపథ్యంలో హైటెక్ హోటల్ వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హల్‌చల్ చేశారు. అక్కడ కాంగ్రెస్ సభలో ఉన్న వ్యక్తి గోపీనాథ్ రోడ్‌షోపై చెప్పు విసిరాడు. దీంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తత ఏర్పడి ట్రాఫిక్ అంతరాయం కలిగింది. ఈ ఘటనకు కారణమైన వ్యక్తితోపాటు కాంగ్రెస్ సభను నిర్వహించిన ఎస్. లావేష్ మీద ఎన్నికల పరిశీలకురాలు అనితా రెడ్డి ఫిర్యాదు చేసింది. సీసీ ఫుటేజ్ సేకరించిన పోలీసులు నిందుతుడి కోసం గాలిస్తున్నారు.

భవనం పైనుంచి పడిన వ్యక్తి మృతి

యూసుఫ్‌గూడ, మే 11 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు భవనం పైనుంచి కింద పడిన వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. బిహార్‌కు చెందిన సుమిత్‌కుమార్ మధురానగర్ ఎఫ్-35లో నూతన భవనం వద్ద సెక్యూరిటీ గార్డ్. భవనం క్యూరింగ్ కోసం ఈనెల 10వ తేదీన నీళ్లు పెడుతున్నాడు. ఈక్రమంలో ప్రమాదవశాత్తు మూడో అంతస్తు నుంచి కిందపడి మృతిచెందాడు. ఆస్పత్రికి తరలించగా శనివారం మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నిర్భయంగా ఓటుహక్కును వినియోగించుకోవాలి



ఫ్లాగ్‌మార్చ్‌లో ఏసీపీ మహేశ్, ఎస్‌హెచ్‌వో నాగరాజు

జవహర్‌నగర్, మే 11(ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని కుషాయిగూడ ఏసీపీ మహేశ్ అన్నారు. జవహర్‌నగర్‌లోని బాలాజీనగర్‌లో పోలీసు సిబ్బంది, కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు సమస్యాత్మక ప్రాంతాల్లో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. బాలాజీనగర్‌లో కేంద్ర బలగాలతో నిర్వహించిన కవాతులో జవహర్‌నగర్ ఎస్‌హెచ్‌వో నాగరాజు, డీఐ శ్రీనివాస్, ఎస్సైలు ఇద్రీస్ అలీ, అనిల్‌కుమార్, అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల వేళ.. నగదు, వస్తువులు స్వాధీనం..!

హైదరాబాద్ సిటీ, మే 11 (ఆంధ్రజ్యోతి): పోలింగ్ సమయం దగ్గర పడుతోన్న నేపథ్యంలో భారీగా డబ్బులు, ఇతర వస్తువులు పట్టుబడుతున్నాయి. నగరంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన తనిఖీల్లో రూ.6.54 కోట్ల విలువైన వస్తువులు, రూ.34.28 లక్షల నగదు పట్టుబడినట్టు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్ ప్రకటించారు. ఓటర్లకు పంపిణీ చేసేందుకు తీసుకెళ్తోన్న కుక్కర్లు, కుట్టు మిషన్లు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఆధారాలు చూపని బంగారం, వెండి తనిఖీల్లో పట్టుకున్నారు. 126.70 లీటర్ల మద్యం సీజ్ చేశారు. తొమ్మిది మందిపై కేసులు నమోదు చేశామని, వారిలో ఆరుగురిని అరెస్ట్ చేసినట్టు తెలిపారు.

ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది



బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

రామంతాపూర్, మే 11 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజైన శనివారం రామంతాపూర్ నల్లపోచమ్మ ఆలయం వద్ద బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చేపట్టిన భారీ బైక్ ర్యాలీని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో భాగంగా అడుగడుగునా ప్రజల నుంచి అపూర్వ ఆదరణ, స్పందన లభించిందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో అంకితభావంతో కృషి చేశారని, మే 13న ఎన్నికలు ముగిసే వరకు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ గెలుపు ఖాయమైందని, బీఆర్‌ఎస్ గెలుపును ఎవరూ అడ్డుకోలేరని వారు ధీమాను వెలిబుచ్చారు. ఈ ర్యాలీలో బీఆర్‌ఎస్ డివిజన్‌ల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గాంధీ గిరిజన బస్తీలో ఆర్‌ఎల్‌ఆర్ ప్రచారం

రామంతాపూర్ : లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఉదయం రాగిడి లక్ష్మారెడ్డి, హబ్సిగూడలోని గాంధీ గిరిజన బస్తీలో నల్లపోచమ్మ దేవాలయంలో దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గడప గడపకు తిరుగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి బస్తీల్లో ప్రతి గడప గడపకు వెళ్లి కేసీఆర్ ప్రభుత్వంలో చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించి, కారు గుర్తుకే ఓటు వేసి మల్కాజిగిరి ఎంపీగా తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, ఉద్యమకారులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో భాగంగా గాంధీ గిరిజన బస్తీలో మాట్లాడుతున్న రాగిడి లక్ష్మారెడ్డి

కంటోన్మెంట్ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- కంటోన్మెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీగణేష్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి శ్రీగణేష్, గుండు సుధారాణి, మర్రి అమరేందర్‌రెడ్డి,

సికింద్రాబాద్, బోయినపల్లి, మే 11 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ అభివృద్ధి జరగాలంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీగణేష్ పేర్కొన్నారు. మడ్‌ఫోర్ట్ కేజేఆర్ గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి అమరేందర్‌రెడ్డి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి తదితర నాయకులతో కలిసి ఆయన మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఓటర్లను కోరారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే కంటోన్మెంట్ ప్రాంతంలో రక్షణశాఖ, ఎయిర్‌ఫోర్స్ అథారిటీ స్థలాల్లో ఉన్న బస్తీల క్రమబద్ధీకరణకు ప్రత్యేక దృష్టిపెట్టి ఇళ్ల పట్టాలను అందజేస్తానని అన్నారు. కంటోన్మెంట్‌లో నెలకొన్న నీటి సమస్యను సైతం పరిష్కరిస్తానని తెలిపారు. కంటోన్మెంట్ సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని, ఇటీవల ఎన్నికల సందర్భంగా ఇక్కడ జరిగిన రెండు కార్నర్ మీటింగుల్లో ముఖ్యమంత్రి స్వయంగా కంటోన్మెంట్ సమస్యలను ప్రధానంగా ప్రస్తావించడం జరిగిందన్నారు. ముఖ్యంగా కంటోన్మెంట్ ప్రాంతాన్ని జీహెచ్‌ఎంసీలో విలీనం చేసే అంశంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. సీపీఐ నేత రాజన్న, కాంగ్రెస్ నాయకులు బద్దం బల్వంత్‌రెడ్డి, సంకి రవీందర్, తేలుకుంట సతీష్‌కుమార్ గుప్తా, నాగినేని సరిత, నయీం పాల్గొన్నారు.



సికింద్రాబాద్‌లోని సిటీలైట్ ట్రాఫిక్ సిగ్నల్ వద్ద జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏర్పాటు చేసిన గ్రీన్‌కలర్ షెడ్‌నెట్ కింద ఎండ నుంచి ఉపశమనం పొందుతున్న వాహనదారులు

- స్టాఫ్ ఫొటోగ్రాఫర్, ఆంధ్రజ్యోతి

మెట్రోలో మహిళలు
తగ్గుతున్నారు..!

- రూ.35 చెల్లించి పురుషులు మాత్రమే మెట్రోకు వస్తున్నారు..
- రానున్న రోజుల్లో ఇది ఆర్థిక భారంగా మారుతుంది
- ఎల్‌అండ్‌టీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ వ్యాఖ్యలు



హైదరాబాద్ సిటీ, మే 11 (ఆంధ్రజ్యోతి): "తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోన్న 'మహాలక్ష్మి' పథకంతో మహిళలు బస్సుల్లో ఎక్కువగా ప్రయాణిస్తున్నారు. మెట్రో రైలు తక్కువగా ఎక్కుతున్నారు. పురుషులు రూ.35 చార్జీతో రైళ్లలో ప్రయాణిస్తున్నారు. ఇది బాధాకరం. రాష్ట్రానికి ఆర్థిక భారం.." అని ఎల్‌అండ్‌టీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ శంకర్‌రామన్ ఓ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

హైదరాబాద్ మెట్రోలో ప్రస్తుతం రోజుకు 4.80 లక్షల మంది మాత్రమే ప్రయాణిస్తున్నారు. రానున్న రోజుల్లో 10 లక్షల సంఖ్యకు చేరుకునే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన అందులో చెప్పారు. మెట్రో నిర్వహణ కోసం తమకు ప్రభుత్వంతో 65 ఏళ్ల పాటు రాయితీ ఒప్పందం ఉందని, 2021 నుంచి 2026 వరకు సంస్థ పనితీరుపై కూలంకషంగా నివేదికను పొందుపర్చామని, రానున్న ఐదేళ్లకు సంబంధించి చర్చలు నడుస్తున్నాయని పేర్కొన్నారు. నష్టం వచ్చే ప్రాజెక్టుల నుంచి పెట్టుబడులు ఉపసంహరించుకోవాలని, లాభాలు వస్తున్న ప్రాజెక్టులకు పెట్టుబడులు పెట్టాలని భావిస్తున్నామన్నారు. ప్రస్తుతం మెట్రో ఇన్‌ఫ్రా మొదటి లెవల్ డెవలప్‌మెంట్ పూర్తయిందని, రానున్న రెండేళ్లలో మరో దశ డెవలప్‌మెంట్ పనులు పూర్తి చేస్తామని తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం మహిళలకు ఫ్రీ బస్సు పథకం అమలు చేస్తున్నారు.. దీని ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు నష్టం కలుగుతోంది.. అని ఆయన అభిప్రాయపడ్డారు. దీనిపై హైదరాబాద్ మెట్రోలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి ఏడాది జరిగే వార్షిక నివేదిక సమయంలో ఎల్‌అండ్‌టీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని పలువురు వాపోతున్నారు.

గతంలో వాటాలు అమ్ముతామని వ్యాఖ్యలు..

కొవిడ్ సమయంలో కూడా శంకర్‌రామన్ ఎల్‌అండ్‌టీ వాటాలపై కీలక వ్యాఖ్యలు చేసినట్లు తెలిసింది. నష్టాలతో హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టును నడుపుతున్నామని, ఆసక్తి కలిగిన వారు వస్తే కొంత వాటాను ఇస్తామని అప్పట్లో ఆయన ప్రకటన చేసినట్లు సమాచారం. తాజాగా ఫ్రీ బస్సు పథకంపై చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ప్రభుత్వంతో కలిపి నడిపిస్తున్న ప్రాజెక్టుపై ఆయన చేసిన ప్రకటనలు సరికావని హెచ్‌ఎంఆర్ అధికారులు తోసిపుచ్చుతున్నారు.



న్యూఅశోక్‌నగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కిషన్‌రెడ్డి సతీమణి కావ్యరెడ్డి

బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

- కావ్యరెడ్డి

సికింద్రాబాద్, బౌద్ధనగర్, మే 11 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి గంగాపురం కిషన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి కావ్యరెడ్డి ప్రజలను కోరారు. శనివారం బౌద్ధనగర్ డివిజన్లో న్యూఅశోక్‌నగర్, సంజీవపురం, బౌద్ధనగర్ తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంను నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి మహిళలకు బోట్టు పెట్టి, కమలం గుర్తుకు ఓటు వేసి కిషన్‌రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. గత ఐదు సంవత్సరాల నుంచి సికింద్రాబాద్‌లో పలు అభివృద్ధి పనులను చేశారని, మరోసారి కిషన్‌రెడ్డిని గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షుడు హన్మంతుముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి మేకల సారంగపాణి, మేకల కీర్తి హర్షకిరణ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు నాగరాణి, లడ్డు, మాదారం రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని మాజీ కార్పొరేటర్ స్వరూపగౌడ్ ప్రచారం

సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి జి.కిషన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం వారాసిగూడ, బ్రాహ్మణబస్తీ, బౌద్ధనగర్ తదితర ప్రాంతాల్లో మాజీ కార్పొరేటర్ పి.స్వరూపగౌడ్ ఎన్నికల ప్రచారంను నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి, కమలం గుర్తుకు ఓటు వేసి బీజేపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గసభ్యుడు పి.రవిప్రసాద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఇంటింటి ప్రచారం

పద్మారావునగర్, మే 11 (ఆంధ్రజ్యోతి) : సికిందరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కన్వీనర్ టీ.రాజశేఖరరెడ్డి బీజేపీ శ్రేణులతో కలసి శనివారం బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధిలోని న్యూబోలక్‌పూర్, కృష్ణానగర్, అమ్ముగుడా హట్స్ పరిసర ప్రాంతాలలో సికిందరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి జి.కిషన్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటికీ బొట్టు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీకి ఓటువేసి కిషన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తిచేస్తూ కరపత్రాల పంచి పెట్టారు.సత్యనారాయణ,శీలం శివలింగం అంగముత్తుశ్రీనివాస్ అధికసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.


కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీలో దానం నాగేందర్


అడ్డగుట్ట తుకారాంగేట్‌లో ఇంటింటికీ తిరిగి దానం నాగేందర్‌కు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న సీపీఎం నాయకులు


చిలకలగూడలో బైక్‌ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ సికింద్రాబాద్ ఇన్‌చార్జి ఆదం సంతోష్‌కుమార్ తదితరులు

భారీ మెజారిటీతో గెలిపించండి

- సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్
- బైక్ ర్యాలీలతో హోరెత్తిన ప్రచారం
- కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్

బంజారాహిల్స్, మే 11 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ప్రచారంలో భాగంగా సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ సికింద్రాబాద్ గణేష్ టెంపుల్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. తాను కూడా స్వయంగా బైక్ నడుపుతూ కార్యకర్తలను ఉత్సాహపరిచారు. వివిధ నియోజకవర్గాల్లో ర్యాలీ నిర్వహించిన అనంతరం ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఫిలింనగర్, హిమాయత్‌నగర్, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో యూసుఫ్‌గూడలో ముగిసింది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యురాలు అనిల్‌యాదవ్, డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ సింగిరెడ్డి రోహిణ్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మామిడి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

ఆదం సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో..

బౌద్ధనగర్ : సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్‌ను గెలిపించాలని కోరుతూ సికింద్రాబాద్ ఇన్‌చార్జి ఆదం సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో వందలాది మంది నాయకులు, కార్యకర్తలు చిలకలగూడ, మైలార్‌గడ్డ, సీతాఫల్‌మండి, నామాలగుండు, శ్రీదేవీ నర్సింగ్‌హోమ్, వారాసిగూడ, మహ్మద్‌గూడ, షాబాద్‌గూడ, పార్శిగుట్ట తదితర ప్రాంతాల్లో బైక్‌ర్యాలీని నిర్వహించారు. ఎన్ఎస్‌యూఐ యువనాయకుడు ఆదం సృజన్, ముఖ్యనాయకులు అమర్‌నాథ్‌గౌడ్, సందీప్‌రాజ్, జలంధర్‌రెడ్డి, కొండల్ వెంకటేశ్వరరావు, షకీల్ ఖాన్, మహ్మద్ వహీదుద్దీన్, అనిల్‌కుమార్, జైరాజ్, హరి పాల్గొన్నారు.

పద్మారావు ఇంటికి - దానం ఢిల్లీకి

గంట రాజు సాగర్

అడ్డగుట్ట : సికింద్రాబాద్ లోక్‌సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తామని సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గంట రాజుసాగర్ అన్నారు. ప్రచారం ముగింపు రోజున కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ ఇన్‌చార్జి ఆదం సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో తుకారాంగేట్ నుంచి శాంతినగర్, లాలాపేట్, అడ్డగుట్ట పరిసర ప్రాంతాల మీదుగా ఇతర డివిజన్‌లలో వందల మంది కాంగ్రెస్ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు ఇంటికి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దానం నాగేందర్ ఢిల్లీకి వెళతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.


ర్యాలీలో మాట్లాడుతున్న దానం నాగేందర్, చిత్రంలో రాజ్యసభ సభ్యుడు అనిల్‌యాదవ్, డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ సింగిరెడ్డి రోహిణ్‌రెడ్డి, మామిడి నర్సింగరావు

ఈటలను భారీ మెజారిటీతో గెలిపించండి

- మల్కాజిగిరి లోక్‌సభ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సతీమణి జమున

హయత్‌నగర్, మే 11 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల ప్రచారం చివరిరోజు హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 5 గంటలకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్‌గిరి లోక్‌సభ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కళ్లెం రవీందర్‌రెడ్డిలు హాజరయ్యారు. ర్యాలీ హయత్‌నగర్ నుంచి వర్డ్ అండ్ డీడ్, బంజారాకాలనీ, సీతారాంపురం, ఇన్ఫర్‌మేషన్ కాలనీ, ముదిరాజ్‌కాలనీ, భాగ్యలత, ఓల్డ్ హయత్‌నగర్, మీదుగా వనస్థలిపురానికి చేరుకుంది. ఈ సందర్భంగా జమున మాట్లాడుతూ.. ఈటలను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. దేశం కోసం ప్రధాని నరేంద్ర మోడిని మరోసారి ప్రధానిని చేయాలని అన్నారు. భాస్కర్, ఉగాది ఎల్లప్ప, జాంజ్యా నాయక్ పాల్గొన్నారు.


ప్రచారం ముగిసే సమయానికి కంటోన్మెంట్ అసెంబ్లీ పరిధిలో ప్రచారం చేస్తున్న ఈటల రాజేందర్

అవినీతి రహిత పాలన కోసం..

వనస్థలిపురం, మే 11 (ఆంధ్ర జ్యోతి): అవినీతి రహిత పాలన కోసం ఈటల రాజేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి పేర్కొన్నారు. శనివారం మన్సూరాబాద్ డివిజన్‌లో కార్పొరేటర్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీకి ఈటల జమున ముఖ్య అతిథిగా హజరై ప్రారంభించారు. బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చర్లపల్లి డివిజన్‌లో మాజీ ఎమ్మెల్యే ప్రచారం

కుషాయిగూడ : మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను గెలిపించాలని కోరుతూ శనివారం చర్లపల్లి డివిజన్‌లో మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి విస్తృత ప్రచారం చేశారు. బీజేపీ నాయకులు నాదం, నర్సింగ్‌రావు, నాగమణి, రాంబాబు పాల్గొన్నారు.


చర్లపల్లి డివిజన్‌లో ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, బీజేపీ నాయకులు

బీఆర్ఎస్‌తో సికింద్రాబాద్ అభివృద్ధి

- తీగుళ్ల పద్మారావుగౌడ్

బౌద్ధనగర్, మే 11 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్‌తో సికింద్రాబాద్ అభివృద్ధి జరుగుతుందని సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్ అన్నారు. బౌద్ధనగర్ డివిజన్ జామై ఉస్మానియా గార్డెన్‌లో నిర్వహించిన సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ యువజన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గత ఇరవై సంవత్సరాలుగా సికింద్రాబాద్ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని, సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని తెలిపారు. తనను పలుమార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన మహిళలకు, సికింద్రాబాద్ నియోజకవర్గ ఓటర్లకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నమ్మవద్దని గతంలో వాళ్ల చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. తనను పార్లమెంట్ సభ్యుడిగా గెలిపిస్తే ప్రజలకు మరింత సేవ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనేతలు కిరణ్‌కుమార్‌గౌడ్, రామేశ్వర్ గౌడ్, శిల్ప, సికింద్రాబాద్ ఇన్‌చార్జి రవి, కార్పొరేటర్లు కంది శైలజ, సామలహేమ, రాసూరి సునీత, లింగాని ప్రసన్న లక్ష్మి, మాజీ కార్పొరేటర్ కందినారాయణ, కరాటేరాజు తదితరులు పాల్గొన్నారు.


జామై ఉస్మానియాగార్డెన్‌లో జరిగిన యువజన ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్

పద్మారావుగౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్‌ల బైక్ ర్యాలీ

మారేడుపల్లి : వెస్ట్ మారేడుపల్లిలోని షెనాయ్ గ్రౌండ్ వద్ద నుంచి సనత్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా శనివారం ఉదయం వేల బైక్‌లతో నిర్వహించిన ర్యాలీని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, సికింద్రాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌తో కలిసి ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రారంభించారు. బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్ బైక్ నడుతుండగా వెనుక సీట్‌లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కూర్చోవడం ప్రత్యేక ఆకర్షణగా కనబడింది.


పికెట్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడుతున్న కంటోన్మెంట్ బీజేపీ అభ్యర్థి వంశ తిలక్

కంటోన్మెంట్ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

- బీజేపీ అభ్యర్థి వంశ తిలక్

మారేడుపల్లి, మే 11 (ఆంధ్రజ్యోతి): బీజేపీ పార్టీకి ఓటు వేసి దేశ ప్రగతిలో ప్రతి ఒకరూ భాగస్వాములు కావాలని కంటోన్మెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి వంశతిలక్ అన్నారు. శనివారం కంటోన్మెంట్ బోర్డు నాలుగో వార్డు పరిధిలోని పికెట్, లక్ష్మీనగర్, బస్తీలలో అభ్యర్థి వంశతిలక్‌తో కలిసి కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ జె.రామకృష్ణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి వంశతిలక్ మాట్లాడుతూ... కంటోన్మెంట్ అభివృద్ధి చెందాలంటే కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంతోటే సాధ్యపడుతుందని పేర్కొన్నారు. మోదీ దేశాభివృద్ధికి చేస్తున్న కృషి ఫలితంగానే దేశం ఆర్థిక వ్యవస్థలో ఐదో స్థానంలో నిలిచిందన్నారు. ఇందులో భాగంగానే దేశ ప్రజలకు మోదీ పట్ల మరింత ఆదరణ పెరిగిందని అన్నారు. బీజేపీ పార్టీ కమలం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని వంశ తిలక్ ఓటర్లను అభ్యర్థించారు.

కంటోన్మెంట్ మోడల్ స్టేషన్లలో వినూత్న చర్యలు

సికింద్రాబాద్, మే 11 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఏకైక ఉప ఎన్నిక జరుగుతున్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఓటర్లను ఆకట్టుకునేందుకు, ఓటు హక్కు వినియోగించుకోవాలంటూ అధికారులు చేపట్టిన వినూత్న చర్యలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. మొత్తం 232 పోలింగ్ స్టేషన్లలో ఓటర్ల సౌకర్యం కోసం అన్ని సదుపాయలు చేపట్టిన అధికారులు... మోడల్ స్టేషన్లలో పర్యావరణం, పచ్చదనం, ఓటు హక్కు సద్వినియోగం పట్ల ప్రజలను చైతన్యవంతులను చేస్తూ వినూత్న చర్యలు చేపట్టారు. ప్లాస్టిక్ నిషేధాన్ని, మొక్కల పెంపకాన్ని, ఓటు హక్కు వినియోగించుకోవడాన్ని గర్వంగా భావించాలనే నినాదాలతో ప్లకార్డులు, బ్యానర్లు ఏర్పాటు చేశారు.


బీఆర్ఎస్ రోడ్డు షోలో ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత

చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయండి

- బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత

సికింద్రాబాద్, బోయినపల్లి, మే 11 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో తాము చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని, తన తండ్రి సాయన్నలాగే కంటోన్మెంట్ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని కంటోన్మెంట్ ఉప ఎన్నికల బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు శనివారం కంటోన్మెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బైక్ ర్యాలీని నిర్వహించారు. బోర్డుమాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వరరెడ్డి, సభ్యులు పాండుయాదవ్, నళిని, అనితాప్రభాకర్, భాగ్యశ్రీ శ్యామ్‌కుమార్, లోకనాధం తదితరులు పాల్గొన్నారు.